


**వనం నాగయ్య, కెరటం న్యూస్**

తెలంగాణ సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్‌కు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కీర్తించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌కు గురువారం టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఎచీ+ూం యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ యూని యన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన మహనీ యుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమాన పరిరక్షణకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. తెలంగాణ ఉద్యమ తొలి దశ నుంచి మలి దశ వరకు ఉద్యమానికి సిద్ధాం తపరంగా దిశానిర్దేశం చేస్తూ, ఉద్యమానికి మేధో బలాన్ని అందించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయ ఆధారాలతో దేశవ్యాప్తంగా చాటి చెప్పి ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన చిరస్థా యిగా నిలిచి పోతారని పేర్కొ న్నారు. ఒక అధ్యాప కుడిగా వేలాది మంది విద్యార్థులకు విద్యాబోధన చేయ డమే కాకుం డా, తెలం గాణ చరిత్ర, సంస్కృతి, హక్కుల పట్ల చైతన్యం కల్పించి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధన, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, ప్రతి తెలంగాణ పౌరుడు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్.ఎస్. జైపాల్, యూనియన్ నాయకులు కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, తాళ్లూరి శ్రీకాంత్, శ్రీధర్ సింగ్, పెద్దినేని రాధాకృష్ణ, బుస చంద్రశేఖర్, కోటపాటి రుక్మారావు, విజయ, కోమలి, వీరన్న, కృష్ణ, సుధాకర్, బుర్రి వెంకటేశ్వర్లు, బుర్రి నాగేశ్వర రావు, రాజు, నరేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరంల ప్రతినిధులు, యూని యన్ సభ్యులు పాల్గొన్నారు.



